# శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవస్థానం

కనమర్లపూడి, శావల్యాపురం మండలం, పల్నాడుజిల్లా, ఆంధ్రప్రదేశ్.

# జీర్ణోద్ధారణ

అసాధ్య సాధక స్వామిన్, అసాధ్యమ్ తవకిమ్వద ।
రామదూత కృపాసింధో, మత్కార్యం సాధయ ప్రభో ॥



## భక్త వీరహనుమాన్ చరణసేవ ట్రస్ట్

రిజిస్టర్డ్ నెం:232/Ble.IV/2023

# శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవస్థాన ప్రస్థానం

పల్నాడు జిల్లా, శావల్యాపురం మండలం, కనమర్లపూడి గ్రామంలో సుమారు వంద సంవత్సరాల క్రితం శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానమును కీ॥శే॥జగర్లపూడి గోపాలకృష్ణావధాని గారిచే ప్రతిష్ఠించబడినది. వారి స్వగ్రామమైన కనమర్లపూడిలో వైదిక వృత్తిలో జీవనం కొనసాగిస్తూ ఆయన తనకున్న కొద్దిపాటి స్థలములో స్వామి వారి ఆలయాన్ని ప్రతిష్ఠ చేసి వైభవోపేతంగా స్వామివారికి నిత్య కైంకర్యములు నిర్వహిస్తూ ఉండేవారు. ఆయనకు నలుగురు కుమారులు.

మొదటి కుమారుడు కీ॥శే॥కోటేశ్వర శాస్త్రి గారు శావల్యాపురంలోని గవర్నమెంటు స్కూల్ నందు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ, కనమర్లపూడి లోని దేవాలయం ఉన్న ఇంటిలో నివసిస్తూ స్వామివారి నిత్య కైంకర్యములు నిర్వహిస్తుండెడివారు. మిగతా ముగ్గురు కొడుకులు హనుమజ్జయంతినాడు వారి వారి కుటుంబాలతో కనమర్లపూడి వెళ్ళి జయంతి కార్యక్రమములలో పాల్గొని ఆ స్వామి వారి సేవ చేసుకొనేవారు. ఇలా కొంతకాలం గడిచింది.

కాలక్రమేణ శ్రీ గోపాలకృష్ణావధానిగారు, కోటేశ్వరశాస్త్రిగారు స్వర్గస్థులైనారు. ప్రస్తుత నివాసముంటున్న ఇల్లు మట్టిమిద్దె కావటం చేత శిధిలావస్థకు చేరుకున్న స్థితిని గమనించి రెండవ కుమారుడైన మారుతి వరప్రసాద శర్మ మరియు మూడవ కుమారుడైన వేంకట దుర్గాప్రసాద్ శర్మ ఇరువురు పూనుకొని మట్టిమిద్దె అయిన ఇంటిని పక్కా డాబాగా వీలైన వసతులతో నిర్మించ సంకల్పించి కోటేశ్వర శాస్త్రి గారి కుటుంబ సభ్యుల సహకారంతో నిర్మాణం గావించారు. మరియు వేంకట దుర్గా ప్రసాద్ శర్మగారు స్వామి వారి కైంకర్యాల నిమిత్తం కొంత మూల ధనంను ఏర్పాటు చేశారు. తర్వాత కోటేశ్వరశాస్త్రిగారి భార్య శకుంతల గారు తన కుటుంబ సభ్యుల సహకారంతో నిర్విఘ్నంగా స్వామివారి నిత్య కైంకర్యాలు మరియు జయంతి ఉత్సవములు యధావిధిగా వైభవోపేతంగా కొనసాగిస్తూ వచ్చారు. వయోభారం మరియు అనారోగ్య సమస్యలతో మారుతి వరప్రసాద శర్మగారి భార్య భ్రమరాంబ, రెండవ కుమారుడు వేంకట దుర్గాప్రసాద్ శర్మ, కోటేశ్వర శాస్త్రి గారి భార్య శకుంతల గార్లు మరియు మారుతి వరప్రసాద్ శర్మ గారు కూడా స్వర్గస్థులైనారు.

తదనంతరం కోటేశ్వర శాస్త్రిగారి కుటుంబం ఉద్యోగరీత్యా మరియు ఇతరకారణములచేత వినుకొండ, విజయవాడలో స్థిరపడినారు. వారి పెద్దకుమార్తె అయిన హేమలత ఒక్కతే కనమర్లపూడిలో నివసిస్తూ కుటుంబ సభ్యుల మరియు వేంకట దుర్గాప్రసాద్ శర్మ గారి కుమారుడు విద్యా శంకర్ శర్మ మరియు మారుతి వరప్రసాద్ శర్మ గారి కుమారుడు రామగోపాల్‌శర్మల సహకారంతో స్వామివారి కైంకర్యాలను మరియు జయంతోత్సవములను భక్తి శ్రద్ధలతో కొనసాగిస్తూవచ్చారు. పెద్దకుమార్తె అయిన హేమలత అనారోగ్య కారణములు మరియు వయోభారము చేత స్వామివారి నిత్య కైంకర్యములను కొనసాగించలేక తన అశక్తతను తెలియజేస్తూ ఏప్రిల్ 2022 వ సంవత్సరములో





శ్రీవీరాంజనేయ స్వామి దేవాలయం

రామగోపాల్ శర్మకు గుడి బాధ్యతలను అప్పగించి విజయవాడలో తన తమ్ముడి వద్ద స్థిరపడినారు.

జగర్లపూడి కృష్ణావధాన్లు గారి అభిమతానికి అనుగుణంగా వారు నిర్దేశించిన ప్రకారం దేవాలయ బాధ్యతలను రెండవ కుమారుడైన మారుతి వరప్రసాద్ శర్మ, మూడవ కుమారుడైన వెంకట దుర్గాప్రసాద్ శర్మ గార్ల వారసులైన రామగోపాల్ శర్మ, విద్యాశంకర్ శర్మలకు సంక్రమించినటువంటి ధర్మకర్తృత్వ బాధ్యతను వీరాంజనేయస్వామి వారి అనుగ్రహంగా మరియు పెద్దల అశీర్వచనముగా భావించి ఆలయ నిర్వహణ బాధ్యతలను సంతోషంగా, భక్తి శ్రద్ధలతో స్వీకరించి నారు. తదనుగుణముగా సంక్రమించినటువంటి స్వామివారి ఆలయము మరియు ఖాళీ నివాసగృహమును స్వాధీనపరుచుకొని గత సంవత్సరము జరిగిన హనుమజ్జయంతి ఉత్సవమును రామగోపాల్ శర్మ తన కుటుంబ సభ్యుల సహకారంతో మరియు అన్నగారైన విద్యాశంకర్ శర్మ గారి సహకారం, పిన్నిగారైన కృష్ణకుమారి గారి ఆశీర్వచనంతో, గ్రామ ప్రజలు మరియు బంధు మిత్రుల సహాయ సహకారాలతో స్వామివారి జయంతి ఉత్సవమును వైభవోపేతముగా నిర్వహించారు. ఆ సందర్భముగా వచ్చిన విరాళములతో ఆచమన పాత్రతో మొదలుకొని స్వామివారి కైంకర్యమునకు కావలసిన (పూజకు అవసరమైన పంచహారతులతో, వింజామరులతో కూడిన) సమస్త వస్తు సామాగ్రి మరియు ఒక పాతిక మందికి సరిపడా భోజనములు చేయుటకు ( గ్యాస్‌స్టౌవ్, సిలిండర్‌లతో) అవసరమైన సామాగ్రిని ఏర్పరచుకొనడమైనది.

ప్రస్తుతం దేవాలయము శిధిలావస్థకు చేరుకున్నది. వంద సంవత్సరాల క్రితం కట్టిన కట్టుబడి కావటం చేత గుడి భిన్నదశకు చేరుకున్నది. గర్భాలయ ద్వారం యొక్క రాయి క్షీణించి పోతున్నది. ఈ విషయంలో రామగోపాల్ శర్మ స్పందించి స్వామివారి ప్రేరణతో జీర్ణోద్ధారణ (దేవాలయ నిర్మాణమునకై) సంకల్పించి, స్వామివారి విగ్రహ పునః ప్రతిష్ఠించుటకై తన గురుదేవులైన శ్రీ వడ్లమాని యజ్ఞేశ్వరరావు గారు, శ్రీ మార్తి వేంకట్రామ శర్మగారి ఆశీర్వచనము, సలహాలతో తన కుటుంబసభ్యుల సహకారంతో జీర్ణోద్ధారణ గావించుటకు శ్రీకారం చుట్టారు.

ఈ నేపథ్యంలో గత సంవత్సరం మే 25, 2022 నుండి ఈ సంవత్సరం మే 14, 2023న జరిగిన హనుమజ్జయంతి మధ్య కాలంలో రామగోపాల్ శర్మ తన గురువుగారైన మార్తి వేంకట్రామశర్మ గారిని మరియు వారి సలహామేరకు శ్రీ గణపతి శర్మగారు (ఆగమ శాస్త్ర పండితులు కీసరగుట్ట వేదపాఠశాల) మొదలగు వారిని స్వయంగా కనమర్లపూడికి తీసుకువచ్చి దేవాలయ స్థితిని పర్యవేక్షింపచేసి వారి సలహామేరకు ఆలస్యం చేయకుండా అతి శ్రీఘ్రంగా నూతన దేవాలయ నిర్మాణానికి కార్యాచరణను రూపొందించారు.


ఈ కార్యక్రమంలో భాగంగా నూతన దేవాలయ నిర్మాణానికి అవసరమైన ఎస్టిమేషన్, దేవాలయ నూతన ప్లాను మరియు ఆలయం నిర్మించడంలో నిష్ణాతులైన నిపుణుల సహాయం తీసుకొనుట జరిగినది. వచ్చే హనుమజ్జయంతి (2024) నాటికి త్వరితగతిన నూతన ఆలయనిర్మాణానికి అవసరమైన వనరులను, ఆర్ధిక చేయూతను (విరాళాల రూపంలో) కల్పించమని ఆ స్వామివారిని పరిపరి విధములుగా ప్రార్ధించి, ఆయన ఆశీస్సుల మేరకు మే 14 2023 జరిగిన హనుమజ్జయంతి రోజు అంకురార్పణ గావించి రామగోపాల్ శర్మ త్వరితగతిన ఆలయ నిర్మాణమునకు ఒక ట్రస్ట్‌ను ఏర్పాటుచేయడ మైనది. ఈ ఆలయ నిర్మాణ ప్రక్రియలో భాగంగా ప్రతి రూపాయిని క్రమబద్ధీక రించుటకు, పక్కా పద్ధతిన విరాళాలు సేకరించుటకు రామగోపాల్ శర్మ తన గురువుల సూచన మేరకు స్ప్రామి వారి పేరు మీద "భక్త వీర హనుమాన్ చరణసేవా ట్రస్ట్" గా 5గురు కార్యవర్గ సభ్యులతో హైదరాబాద్ కుకట్‌పల్లి సర్కిల్ రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయడం జరిగినది. తదుపరి ఎస్.బి.ఐ. నందు బ్యాంక్ ఎకౌంట్ ఓపెన్ చేయటం కూడా జరిగినది.

బ్యాంక్ ఎకౌంట్ నెం: 41974753199, **IFSC Code: SBIN 0017760.**

ట్రస్ట్ సభ్యుల వివరములు : 1. జగర్లపూడి రామగోపాల్ శర్మ 2. మద్దూరి విద్యా అన్నపూర్ణ 3.మేళ్ళచెరువు స్వర్ణలత 4. రామరాజు విద్యాసాగర్ శర్మ 5. మద్దూరి శారదాదేవి గార్లు.

కావున ఈ సందర్భంలో భాగంగా భక్తకోటి మహాశయులందరికి విన్నపము ఏమనగా ఈ బృహత్ కార్యక్రమంలో మీరు కూడా భాగస్వాములై తమ తమ శక్తికొలది విరాళములు అందించి శ్రీ వీరాంజనేయ స్వామివారి ఆలయ నిర్మాణము త్వరితగతిన పూర్తి చేయుట కొరకు తమ తమ సహాయ సహకారము లను ట్రస్ట్‌కు అందించి శ్రీ వీరాంజనేయ స్వామివారి కృపకు పాత్రులు కాగలరని సవినయముగా మనవి చేసుకొనుచున్నాము.

**శ్రీవీరాంజనేయ స్వామి దేవాలయ నూతన నిర్మాణ ప్లాన్ మరియు ప్లాన్ యొక్క నిర్మాణానంతర ఊహా చిత్రాలు.**











## గమనిక : విరాళాల వివరణ

- దాతలు – 1116/- ఆపైన....10000/- వరకు
- భూరిదాతలు – 10116/- ఆపైన....25000/- వరకు
- రాజపోషకులు – 25116/- ఆపైన....50000/- వరకు
- మహారాజపోషకులు – 50116/- ఆపైన...100000/- వరకు
- విశిష్ట మహారాజపోషకులు – 101116/- ఆపైన....

అథ ధ్యానం ప్రవక్ష్యామి శృణు సర్వాంగ సుందరి । యత్కృతం దేవదేవేన ధ్యానం హనుమతః ప్రియమ్ ॥

పంచవక్త్రం మహాభీమం త్రిపంచనయనైర్యుతం । బాహుభిర్దశభిర్యుక్తం సర్వకామార్థసిద్ధిదమ్ ॥

ట్రస్ట్‌వారు తలపెట్టిన
వినుకొండ, శావల్యాపురం మధ్యనగల కనమర్లపూడి గ్రామం, పల్నాడు జిల్లా నందుగల
శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవాలయం జీర్ణోద్ధారణ కార్యక్రమంలో
దేవాలయ నిర్మాణమునకై తమవంతు సహకారమందించి
శ్రీ హనుమత్ కృపకు పాత్రులు కాగలరని ప్రార్థిస్తూ... క్రింది **QR CODE** ద్వారా
తమ విరాళాలను అందించగలరని మనవి.

BHIM
BHARAT INTERFACE FOR MONEY
UPI
UNIFIED PAYMENTS INTERFACE

# భక్త వీరహనుమాన్ చరణసేవ ట్రస్ట్


రిజిస్టర్డ్ నెం:232/Ble.IV/2023

ఫ్లాట్ నెం.306, సృతి బ్లాక్, ఆర్.బి.ఆర్. టవర్స్, ఇందిరానగర్, మియాపూర్, హైదరాబాద్ - 500049

ఫోన్:**8919792664, 9390016028, 900771165**. ఈమెయిల్:**bvhcsevatrust@gmail.com**